జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :122 పేజీలు 8 వెల : 5 ఆదివారం 22 ఫిబ్రవరి 2026






2లో..

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

## వైకాపా అరాచకాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం: మంత్రి దుర్గేశ్

రాజమహేంద్రవరం: వైకాపా అరాచకాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. చెప్పులు లేకుండా కాలినడకన కొండ ఎక్కే సంప్రదాయాన్ని మరిచి.. కాలికి చెప్పులు, బూట్లు వేసుకొని వేంకటేశ్వరస్వామి ఫొటోలను ప్లకార్డులుగా వాడతారా? అని మండిపడ్డారు. ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై రాజమహేంద్రవరంలో ఎన్డీయే కూటమి నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ.. హిందుత్వంపై వైకాపాకి ఏమాత్రం గౌరవం లేదన్నారు. లడ్డూలో వాడిన కల్తీ నెయ్యినే మీ ఇళ్లలో వాడతారా? అని ప్రశ్నించారు. కలియుగ దైవం వెంకన్న పవిత్రతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ ఆదేశాల మేరకే సభ్యులు ప్రవర్తించినట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఛార్జిషీట్‌కి క్లీన్‌చిట్‌కు తేడా తెలియని పార్టీ వైకాపా అని తూర్పుగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. "జగన్‌కు హైందవ సంస్కృతి, సనాతన ధర్మంపై నమ్మకం లేదు. వైకాపాలో ఉన్న హిందువులు జగన్‌ను ప్రశ్నించాలి. క్షమాపణ చెప్పిన తర్వాతే వైకాపా నేతలు రాష్ట్రంలో తిరగాలి" అని అన్నారు. అనపర్తి భాజపా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే దర్శకత్వంలో శుక్రవారం శాసనమండలిలో కలియుగ దైవాన్ని అవమానించారని అన్నారు. భారత చరిత్రలో తొలిసారిగా దేవుణ్ని చట్టసభల్లో అవమానించారని మండిపడ్డారు. సిట్ నివేదిక ఇవ్వకముందే లడ్డూ తయారీలో జంతు కొవ్వు ఉందని ఎన్‌డీడీబీ నివేదికలో తేలిందని చెప్పారు. జగన్ అసెంబ్లీకి రారు.. ప్రజాసమస్యలపై మాట్లాడరని విమర్శించారు. వైకాపా హయాంలో డ్రైవర్‌ను హత్య చేసి.. మృతదేహాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మండిపడ్డారు.





2లో..


## అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

**కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత**

**పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు**

**పోలీసులు రంగోలకి దిగడంతో అదుపులోకి పరిస్థితి**

**ప్రజలకు ఎవరేంటో తెలుసు తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా తనకేదైనా జరిగితే సిఎం రేవంత్‌దే బాధ్యత కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక**



# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

**పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం**

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం**

**వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి**

'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం.

పల్నాడు: గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు.

నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

## ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

**ఎన్ని కేసులు పెట్టినా, చావనైనా చస్తాను**

**ఎట్టిపరిస్థితుల్లో నేను తగ్గనే తగ్గను**

**వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు**



2లో..



2లో..

## మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

**వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్న సిట్**



2లో..

## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్**

**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**

**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**




2లో..

## 1,100 ఫైల్స్ దగ్ధం ..

**డేటా రికవరీ చేయడం కష్టం**

**కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం**

**నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం**

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత,



ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

కామారెడ్డి: కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా



ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంఓకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు



న్యూఢిల్లీ: ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు.

ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది.


ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# 1,100 ఫైల్స్ దగ్ధం ..




ములుగు: నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్ దగ్ధం అయినట్లు నాగ్?పూర్? నుంచి వచ్చిన స్పెషల్? టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్‌లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్‌లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్? డివైజ్?ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్?ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్?లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్



న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందీనీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందీనీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# శాంతిరాం ఆసుపత్రి వైద్యుల అద్భుతం





తెగిపోయిన చెవిని తిరిగి అతికించిన ప్లాస్టిక్ సర్జన్ శ్రీ హర్ష

నంద్యాల :

ఆధునిక వైద్య సాంకేతికత, వైద్యుల అసాధారణ నైపుణ్యం కలిస్తే ప్రాణాపాయం నుండే కాకుండా, కోల్పోయిన శరీర భాగాలను కూడా తిరిగి పొందవచ్చని నంద్యాలలోని శాంతిరాం ఆసుపత్రి వైద్యులు నిరూపించారు. పొలం పనిలో ప్రమాదవశాత్తు తెగిపోయిన ఒక మహిళా రైతు చెవిని అత్యంత క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీ ద్వారా విజయవంతంగా అతికించారు.

ప్రమాదం జరిగిన తీరు:
నంద్యాల జిల్లాకు చెందిన కృష్ణవేణి అనే మహిళా రైతు తన పొలంలో వరి కోత మిషన్ వద్ద పనులు నిర్వహిస్తుండగా ఊహించని విధంగా ప్రమాదం జరిగింది. మిషన్ పక్క నుండి వెళ్తున్న సమయంలో ఆమె ఎడమ చెవి పూర్తిగా తెగి శరీరం నుండి వేరుపడింది. గమనించిన తోటి కూలీలు వెంటనే అప్రమత్తమై, తెగిపోయిన చెవి భాగాన్ని భద్రపరిచి బాధితురాలిని వెంటనే శాంతిరాం ఆసుపత్రికి తరలించారు.

డాక్టర్ శ్రీ హర్ష సమయస్ఫూర్తి:
కేసు తీవ్రతను గమనించిన ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ శ్రీ హర్ష , వెంటనే బాధితురాలిని పరీక్షించారు. తెగిపోయిన భాగాన్ని తిరిగి అతికించడం మైక్రో-వాస్క్యులర్ రెప్లంటేషన్ అనేది వైద్య శాస్త్రంలో ఒక సవాలుతో కూడుకున్న పని. అయినప్పటికీ, డాక్టర్ శ్రీ హర్ష వారి బృందం గంటల తరబడి శ్రమించి, తెగిపడిన ఆమె చెవి భాగం లోని ఎముకను వాడి ఆమె చెవిని తిరిగి అమర్చబడింది.

సర్జరీలోని ప్రధానాంశాలు:
సమయపాలన: ప్రమాదం జరిగిన వెంటనే తెగిపోయిన భాగాన్ని సురక్షితంగా తీసుకురావడం వల్ల సకాలంలో సర్జరీ సాధ్యమైంది.
కోలుకుంటున్న బాధితురాలు: ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్యంగా ఉన్నారని, అతికించిన చెవికి రక్త ప్రసరణ సాధారణంగా జరుగుతోందని వైద్యులు ధృవీకరించారు.

బాధితురాలి కృతజ్ఞతలు:
తన ముఖం వికృతంగా మారిపోతుందేమో అని భయపడిన బాధితురాలు కృష్ణవేణి, తన చెవిని తిరిగి యథావిధిగా అమర్చినందుకు డాక్టర్ శ్రీ హర్ష కి శాంతిరాం ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు డాక్టర్ శ్రీ హర్ష సూచన:
"ప్రమాదం జరిగినప్పుడు శరీర భాగాలు తెగిపోతే ఆందోళన చెందకుండా, ఆ భాగాన్ని తడి లేని క్లీన్ ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి, దానిని ఐస్ ముక్కలు ఉన్న మరో కవర్‌లో ఉంచి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకురావాలి."నంద్యాల ప్రాంతంలో ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం పట్ల స్థానికులు, బాధితురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైసిపి అధ్యక్ష బాధ్యతల నుంచి జగన్‌ను తప్పించండి

కర్నూలు: వైసిపి ధ్యక్షుడిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకుంటే.. 2029 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కే అవకాశం ఉంటుందని మంత్రి టిజి భరత్ సూచించారు. వైసీపీ అధ్యక్షుడిని మార్చాలని భావిస్తున్న నాయకులకు తాను ఆర్థికంగా సహాయం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని టీజీ భరత్ తెలిపారు.ఈ మేరకు వైసీపీ నేతలకు మంత్రి టీజీ భరత్ బంపరాఫర్ ప్రకటించారు. కర్నూలులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై కూడా మంత్రి స్పందించారు. ఈ ఘటన వెనుక పలు కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. జగన్ తిరుపతికి

వెళ్లి తన పాలనలో తప్పులు జరిగాయని అంగీకరించి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శ్రీవారిని క్షమాపణ కోరితే ఈ వివాదం ఇంత పెద్దది అయ్యేదే కాదని వ్యాఖ్యానించారు. ఇక రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై కూడా టీజీ భరత్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దీర్ఘకాలం అధికారంలో కొనసాగుతుందని, ఇటీవల ఒక ఐఏఎస్ అధికారి కూడా 2039 వరకూ

కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తనతో చెప్పారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

అమరావతి: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతి కుక్కకూ ఒక రోజొస్తుంది. ఈ రాంబాబు అనే కుక్కకు కూడా ఓ రోజు వస్తుంది. అప్పుడు తగ్గనే తగ్గను' అని ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం నిన్న గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశానికి ముందు, ఆయన తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తనపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించారని జగన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, న్యాయపోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ, తాను ఆవేశంలో అన్న మాటలపై రియలైజ్ అయ్యానని తెలిపారు. జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తన పోరాటం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. 'ఎన్ని కేసులు పెట్టుకున్నా తగ్గను. చావనైనా చస్తాను గానీ, తగ్గే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

## వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్న సిట్

అమరావతి: మద్యం కుంభకోణం కేసులో.. విచారణను సిట్ వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన వాసుదేవరెడ్డిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రూ. 3,500 కోట్ల మేర అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్న ఈ కేసులో వాసుదేవరెడ్డి అరెస్ట్ అత్యంత కీలకంగా మారింది.వాసుదేవరెడ్డి వైసీపీ హయాంలో బెవరేజస్ కార్పొరేషన్‌లో కీలక బాధ్యతల్లో ఉండి, మద్యం పాలసీ రూపకల్పన, కంపెనీల ఎంపికలో కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డిని రెండో నిందితుడిగా (ఎ2) సిట్ అధికారులు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయన కొన్ని మద్యం కంపెనీలకు లబ్ధి చేకూర్చారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ.. సిండికేట్లకు మేలు చేస్తూ వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి వాసుదేవరెడ్డి ఇప్పటికే కింది కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు బెయిల్ నిరాకరించడంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ జరుగుతుండగానే పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఈ కేసులో కీలక వ్యక్తుల పేర్లు బయట పెట్టేందుకు వాసుదేవరెడ్డి 'అప్రూవర్' గా మారే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఆయన అప్రూవర్‌గా మారితే.. ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది బయటకు వచ్చే అవకాశం ఉంది. వాసుదేవరెడ్డి అరెస్ట్‌తో ఏపీ రాజకీయాల్లో వేడి రాజుకుంది. మద్యం సరఫరాలో జరిగిన అవకతవకలు, డిజిటల్ పేమెంట్లకు అవకాశం ఇవ్వకుండా నగదు రూపంలో జరిగిన లావాదేవీలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. ఆయన అరెస్ట్ తర్వాత మరికొంత మంది అధికారులు, రాజకీయ నేతలకు నోటీసులు అందే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# పేదల ఆదాయం పెంచుతాం...
# ఆనందాన్ని పంచుతాం








వినుకొండ, :- పేద ప్రజల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతామని... ప్రతి ఒక్కరికి ఆనందం పంచేలా కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలకు ఆదాయం పెంచే మార్గాన్ని నేర్పించి వారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషన్ వేరు

వినుకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషనే వేరుగా ఉంటుంది. ఇటీవల కోటప్పకొండలో శివరాత్రి ఉత్సాహంగా జరిగింది. భక్తులతో దద్దరిల్లింది. కోటప్పకొండ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ప్రభలు అంటే కోటప్పకొండ ప్రభలే గుర్తుకు వస్తాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా బాగా జరుగుతున్నాయి. నేను గతంలో ముఖ్యమంత్రిగా పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు, ఆకస్మిక తనిఖీలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాను. స్వచ్ఛాంధ్ర అంటే రోడ్లు ఊడ్చే కార్యక్రమం కాదు. స్వచ్ఛత మన జీవిన విధానంలో భాగం కావాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### పరిసరాల శుభ్రత.. మన బాధ్యత

'రాష్ట్రంలోని ప్రతి మండలానికో స్వచ్ఛ రథం ఏర్పాటు చేస్తున్నాం. వారానికోసారి రథాలు గ్రామానికి వస్తాయి. ఇళ్లలో పనికి రాని వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసర వస్తువులు ఇస్తారు. అన్నింటికంటే మనకు ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యం బాగుండాలంటే మంచి పరిసరాలు, శుభ్రమైన కార్యాలయాలు, గ్రామాలు ఉండాలి. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. వర్షాలకు ఆ చెత్త భూమిలో ఇంకి తద్వారా భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి వచ్చింది. నూటికి 97 శాతం మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారు. వచ్చే నెల కల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం ఇంటింటికీ చెత్త సేకరిస్తాం. రాష్ట్రంలో 4,14,004 కుటుంబాలు హోం కంపోస్టింగ్ చేస్తున్నారు. 4,19,288 టెర్రస్ గార్డెన్లు ఉన్నాయి. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూరులో రూ.1,254 కోట్లతో పీపీపీ విధానంలో 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల'ను మార్చి 15కల్లా వినియోగంలోకి తీసుకువస్తాం'అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'రాష్ట్రంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధించాం. ప్లాస్టిక్ వల్ల ప్రజలు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టించటం, విద్యుత్ ఉత్పత్తి లాంటివి చేస్తున్నాం. చెత్త సేకరణ కోసం ట్రై సైకిళ్లు, ఈ-ఆటోలు, వివిధ యంత్రాలను వినియోగిస్తున్నాం. విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రి సహా మరో 5 ప్లాంట్లు త్వరలోనే ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్ తయారు చేసేందుకు చర్యలు చేపడతాం. చెత్త, వ్యర్థాల నిర్వహణలో మన ఆలోచనా తీరు మారాలి. మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి సంక్రమిత వ్యాధులు తడి వ్యర్థాల కారణంగానే వస్తున్నాయి. జపాన్ లో రోడ్లపై చిన్న కాగితం ముక్క కూడా కనిపించదు. అక్కడి పౌరుల తరహాలో మనమూ కొన్ని అలవాట్లను మార్చుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

### రాష్ట్రంలో పెను మార్పులు రాబోతున్నాయి

'రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పెను మార్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్నాం. నేను స్వయంగా కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత పెద్ద సంక్షేమ కార్యక్రమం అమలు చేయడంలో దేశంలోని మరే రాష్ట్రంలోనూ మన దరిదాపుల్లో లేదు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందిస్తాం. అన్ని నియోజకవర్గాల్లోనూ అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. గిట్టుబాటు ధర వచ్చే పంటలనే రైతులు వేయాలని కోరుతున్నాను. వారసత్వంగా వచ్చే పంటలనే పండిస్తే ఆదాయం తక్కువ వచ్చి ఇబ్బందులు వస్తాయి. రైతుకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. ఏఐ ద్వారా వ్యవసాయ నిపుణుణ్ని అందుబాటులోకి తెచ్చి రైతుకు శిక్షణ అందిస్తాం. ఇటీవల బిల్ గేట్స్ రాష్ట్రంలో పర్యటించినప్పుడు మనవాళ్ల టెక్నాలజీ వినియోగాన్ని మెచ్చుకున్నారు. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తున్నాం. అందులో భాగంగా వినుకొండను కూడా అభివృద్ధి చేస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. మొదట్నుంచీ డ్వాక్రా మహిళలు నాకు అండగా ఉన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారుచేసే బాధ్యత తీసుకున్నాం. సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు తెస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### పీ4తో పేదలకు ఆర్థిక చేయూత

'సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే పీ4 కింద లక్షమంది మార్గదర్శులు... 10 లక్షల మంది పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. అట్టడుగున ఉండే 20 శాతం బంగారు కుటుంబాలు, పైన ఉండే 10 శాతం మార్గదర్శులు కలిసి పనిచేస్తే రేపటి రోజున ఈ బంగారు కుటుంబాలే మార్గదర్శులు అవుతారు. పీ4 ద్వారా 100 కుటుంబాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుని అభినందిస్తున్నాను. ఈ పథకం ద్వారా మరింతమంది పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు మరికొందరు ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు కోరారు.

### ఢిల్లీలో ఏఐ సదస్సు సమయంలో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం

'ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సదస్సుకు నేను హాజరయ్యాను. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. సుమారు 60 దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహా వివిధ రంగాల్లో ఏఐ ఏం చేస్తుందో తెలిపారు. ఢిల్లీలో ఇంతమంచి సదస్సు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ వాళ్లు దారుణంగా ప్రవర్తించారు. ఓవైపు ప్రపంచమంతా టెక్నాలజీలో ముందుకుపోతుంటే.. యువత ప్రయోజనాలు కాపాడాల్సిన పార్టీలు అర్థనగ్న ప్రదర్శన చేయడం నన్ను బాధించింది. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ తరహా శైలి దేశానికి నష్టం చేస్తుంది. మన రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏం జరిగిందో చూశాం. ఏపీ అంటే అందరూ ఛీ కొట్టారు. పారిశ్రామికవేత్తలు పారిపోయారు. ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. అరాచక పాలనకు వ్యతిరేకంగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఎన్నికలకు వెళ్తే ప్రజలు గొప్ప విజయం అందించారు. కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా వెంటనే ప్రజల కోసం అమలు చేయడం నాకు అలవాటు. 1995లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ కట్టాను. 25 ఏళ్లలో దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. అందుకు మన దూరదృష్టే కారణం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. అమరావతిని క్వాంటమ్ వ్యాలీకి చిరునామా చేస్తాం. విశాఖలో భాగస్వామ్య సదస్సు ద్వారా రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. మెగా డీఎస్సీ ద్వారా 15,600 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ కూటమిదే. రోడ్ల మరమ్మతులు చేపడుతున్నాం. కరెంటు చార్జీలు పెంచబోం. వినుకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని 1000 పడకల ఆస్పత్రిగా మార్చుతాం. ట్రామా కేర్ సెంటర్, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. వినుకొండలో అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. బస్టాండ్ ను ఆధునీకరిస్తాం.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### స్టాళ్ల సందర్శన... ఉత్పత్తుల పరిశీలన

వ్యర్థాల సేకరణ కోసం వినియోగించే స్వచ్ఛ రథాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు. దాచేపల్లికి చెందిన స్వచ్ఛ రథం డ్రైవర్ దుర్గారావు, హోం కంపోస్టింగ్ విభాగంలో లక్ష్మీ గోవిందమ్మను ముఖ్యమంత్రి సత్కరించి అవార్డులు












ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జర్నలిస్టు లను వాడుకునే వనరు కాదు: ప్రజాస్వామ్యానికి మూలస్తంభం!

ఏసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఏసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజకీయ వ్యవస్థలో ఒక అసహజ ధోరణి రోజు రోజుకూ బలపడుతోంది. ఎన్నికల సమయంలో జర్నలిస్టుల ప్రాధాన్యం అమితంగా పెరుగుతుంది. నాయకుల ప్రతి సభ, ప్రతి ప్రకటన, ప్రతి హామీ ప్రజలకు చేరేది జర్నలిస్టుల ద్వారా మాత్రమే. ప్రజల్లో సానుకూల వాతావరణం కల్పించేందుకు వారు అహర్నిశలు శ్రమిస్తారు. కానీ ఎన్నికలు పూర్తయ్యాక, అధికారంలోకి వచ్చిన తరువాత అదే జర్నలిస్టులను పూర్తిగా మరచిపోవడం సాధారణంగా మారింది..

ఒక రాజకీయ నాయకుడికి ప్రజలలో మంచి పేరు రావాలంటే మీడియా సహకారం తప్పనిసరి. ప్రచార యాత్రలు, అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఇవన్నీ ప్రజలకు తెలియజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉంటుంది. ప్రజల స్పందనను నాయకులకు తెలియజేయడంలో కూడా జర్నలిస్ట్ లు కీలక పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ, వారి వృత్తి భద్రత, జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై రాజకీయ నాయకుల దృష్టి చాలా అరుదుగా పడుతోంది.

ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టుల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. తక్కువ పారితోషికం, ప్రమాదభరిత పరిస్థితుల్లో పని చేయడం, ఎటువంటి భద్రతా హామీలు లేకపోవడం ఇవన్నీ వారి దైనందిన వాస్తవాలు. ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు, పెన్షన్ వంటి అంశాలు చాలామందికి అందుబాటులో లేవు. అవసరమైనప్పుడు మాత్రమే విలువ ఇవ్వడం, మిగతా సమయాల్లో పట్టించుకోకపోవడం బాధాకరం..

ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్థంభం అని పిలవబడుతుంది. అది కేవలం ప్రచారం చేసే సాధనం కాదు? ప్రజల గొంతుక. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వంతెన. అలాంటి వృత్తిని కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. జర్నలిస్టు శత్రువు కాదు, ప్రత్యర్థి కాదు అతను ప్రజాస్వామ్యానికి భాగస్వామి.

ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. జర్నలిస్టుల సంక్షేమానికి స్పష్టమైన విధానాలు రూపొందించాలి. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వృత్తి రక్షణ చర్యలు తీసుకోవాలి. గ్రామీణ విలేకరుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. విమర్శలను శత్రుత్వంగా కాకుండా ప్రజాహిత దృష్టితో స్వీకరించాలి.

జర్నలిస్టు ఒక సాధారణ వ్యక్తి కావచ్చు.. కానీ అతని కలం అసాధారణ శక్తి కలిగి ఉంటుంది. ఆ కలం ప్రజల ఆశలు, బాధలు, నిజాలను వెలుగులోకి తీసుకువస్తుంది. ఆ కలాన్ని గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ఎప్పటికీ జర్నలిస్టుల పట్ల గౌరవం, సహకారం, బాధ్యత చూపినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది..ఏసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

## గ్రామ పంచాయితీలకు రూ.387 కోట్లు విడుదల

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా 3వ విడతగా రూ. 387.53 కోట్లు విడుదల కావడంతో గ్రామీణ సంస్థలకు భారీ ఊరట లభించింది. ఇటీవల పంచాయతీ ఎన్నికలు ముగియడంతో పెండింగ్ గ్రాంట్ల విడుదలకు లైన్ క్లియర్ కాగా, ఇప్పటివరకు మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.1,034.42 కోట్లు రాష్ట్రానికి జమయ్యాయి. ఈ నిధులను ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పన వంటి అత్యవసర పనులకు వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఆత్మకూర్ అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి గారు

ఆత్మకూరు ఉదయం న్యూస్



ప్రతిఒక్క విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభ చూపి ఉన్నతస్థాయి కి రావాలని ఆత్మకూర్ అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలోని ఖఎఖ స్టేడియం లో తైక్వాండో శిక్షణ తీసుకొనే విద్యార్థులు ఇటీవలే నంద్యాల పట్టణంలో జరిగిన 2అఎ రాయలసీమ తైక్వాండో ఛాంపియన్షిప్ - 2026 శ్రీశీ పాల్గొని 16 మెడల్స్ సాధించారు.అందులో గోల్డ్ మెడల్ 8, సిల్వర్ 7, బ్రౌంజ్ 1 సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆత్మకూర్ సీఐ అభినందించారు.ఆంధ్రప్రదేశ్ నుండి వెలువడే ప్రతి నోటిఫికేషన్ లో క్రీడాకారులకు 3% రిజర్వేషన్ కలదని అందుకే ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే క్రీడలలో పాల్గొనాలన్నారు.నిత్యం క్రీడాకారులను అన్ని అన్ని విధాల ప్రోత్సాహిస్తున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు.రాష్ట్రం లో 8 రకాల క్రీడలను నిర్వహిస్తున్న ఏకైక స్టేడియం ఆత్మకూర్ ఖఎఖ స్టేడియం అని కొనియాడారు.తైక్వాండో శిక్షణ లో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇస్తున్న తైక్వాండో స్టేడియం శిక్షకులు ఖాజా హుస్సేన్ మరియు సామన్న కిరణ్ మాస్టర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్. నాగుర్ ఖాన్, బ్యాట్మింటన్ క్రీడాకారులు కరిముల్లా పాల్గొన్నారు

## వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ గా రవీంద్రారెడ్డి నియామకం

ఆత్మకూరు ఉదయం న్యూస్



వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎం జగన్మోహనరెడ్డి అదేశాల ప్రకారం రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ గారు శ్రీ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గారి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త గారి ఆశీస్సులతోనంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం కొక్కెరంచ గ్రామము నకు చెందిన రవీంద్రారెడ్డిని వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదలచేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి ఎం జగన్మోహనరెడ్డి ఎందుకు సహకరించిన యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ధార సుధీర్ కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ బలోపేతానికి కృషితో అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అయన తెలిపారు.

## హాలహర్వి లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

నందవరం (ఉదయం న్యూస్)



మండల పరిధిలో గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు.మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా గ్రామంలో ఈ కార్యక్రమం పై అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి,విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారని ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.దానిలో తడి చెత్త,పొడి చెత్త వేరే చేయాలని చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలన్నారు.

# హెరిటేజ్ సంస్థ పై వైకాపా ఆరోపణలు సరికావు

డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను లక్ష్యంగా చేసుకుని సాక్షి మీడియా వైసీపీ వర్గాలు చేస్తున్న ఆరోపణలు సరైనవి కాదని అందుకే వారు చేస్తున్న దుష్ప్రచారంపై హెరిటేజ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేసిందని డీసీసీబీ చైర్మన్
మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం బద్వేల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు, సంబంధిత ప్రచారాన్ని ఫేక్ ప్రచారం అని గుర్తించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వార్తలు, సోషల్ మీడియా పోస్టుల లింకులను 24 గంటల్లోగా తొలగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఒక ప్రముఖ సంస్థపై ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు. వైసీపీ నేతలు హెరిటేజ్ ఫుడ్స్ పేరును ఉపయోగించి రాజకీయ లాభం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం భావ్యం కాదని విమర్శించారు.

సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధాకరమని, ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కోర్టు ఆదేశాలను గౌరవించి వెంటనే సంబంధిత వార్తలు, పోస్టులు తొలగించాలని ఆయన కోరారు.హెరిటేజ్ ఫుడ్స్ వంటి సంస్థలు రైతులతో అనుసంధానంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నాయని, వాటిపై రాజకీయ ఆరోపణలు చేయడం విచారకరమని చైర్మన్ పేర్కొన్నారు విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు చెరుకూరి రవికుమార్ డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ జయరాం రెడ్డి రైల్వే కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి.

ఆత్మకూరు ఉదయం న్యూస్

గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఈ నెల 26వ తేదీన ఆత్మకూరు లోని NTR KVK స్టేడియం ( హైస్కూల్ గ్రౌండ్) నందు జాబ్ మేళ నిర్వహించనున్నారు.14 కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. దాదాపు 1280o మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం.అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, పి. జి చదివిన నిరుద్యోగులు.తేదీ: 26 /02 /26 అనగా గురువారం.స్థలం: చీ= ఖఎఖ స్టేడియం హైస్కూల్ గ్రౌండ్, ఆత్మకూరు. రిజిస్ట్రేషన్: ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ naipunyam.ap.gov.in వెబ్సైట్లో ముందస్తుగా నమోదు చేసుకోండి.మరిన్ని వివరాలకు : 76739 02328, 9154830286 లను సంప్రదించండి.

## చెత్త సేకరణ స్వచ్ఛరథాన్ని ప్రారంభించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు



తుగ్గలి: ఉదయం న్యూస్:

మండల కేంద్రమైన తుగ్గలి నందు మండల పరిషత్ కార్యాలయం వద్ద తుగ్గలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.విశ్వమోహన్,రాష్ట్ర గిరిజన సహకార సంఘం సలహా సభ్యుడు వెంకటపతి, మండల టిడిపి అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,మాజీ మండలాధ్యక్షులు కొమ్ము వెంకటేశు,ఎర్రగుడి చంద్రశేఖర్, జొన్నగిరి బాలన్న,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాభాష,లక్ష్మీనారాయణ, రామయ్య,హుస్సేని,గిరిగెట్ల మధుబాబు,రాతన రామాంజనేయులు, చక్రపాణి,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి , ఏపీవో రామకృష్ణ ల ఆధ్వర్యంలో చెత్త సేకరణ స్వచ్ఛరథాన్ని శనివారం రోజున ప్రారంభించారు.తుగ్గలి మండలంలోని 23 గ్రామ పంచాయతీలు,50 గ్రామాలలో స్వచ్ఛరథము తిరిగి ప్లాస్టిక్,ఇనుము, సీసాలు,పేపర్లు,అట్టలు ఇతర చెత్తను సేకరించి ప్రజలకు అవసరమైన చిన్నపాటి ఇంటి సరుకులను పంపిణీ చేయడానికి నేటి నుండి తుగ్గలి మండలంలో ఈ స్వచ్ఛరథం షెడ్యూలు మేరకు గ్రామాలలో తిరుగుతుందని వారు తెలియజేశారు.ఏరోజున ఏ గ్రామమునకు స్వచ్ఛరథం వస్తుందో ఆయా గ్రామపంచాయతీకి సంబంధించిన పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు గ్రామంలోని ప్రజాప్రతినిధులకు,ప్రజలందరికీ తెలియపరుస్తారనీ అధికారులు తెలియజేశారు.కావున మండలంలోని గ్రామ ప్రజలందరూ ప్లాస్టిక్ కవర్లు, ఇనుము,సీసాలను రోడ్డుపైన కాని కాలువలలో కాని పడవేయకుండా ఇంటిలోనే ఒక బ్యాగులో భద్రపరిచి ఉంచి,చిన్నపాటి సరుకులను తీసుకొనవలసిందిగా వారు తెలియజేశారు.గ్రామాలు స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉండడానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,రాతన మైరాముడు,టిడిపి నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను ప్రేమించలేని వ్యక్తులు అసలైన వికలాంగులు

ఉదయం న్యూస్ వనపర్తి.



వికలాంగులుగా జన్మించడం తప్పు కాదని అలాంటి వారిని ప్రేమించలేని వ్యక్తులే అసలైన వికలాంగులని, ప్రతి ఒక్కరు వికలాంగుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 మంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.పాత మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ హాజరై వారికి స్కూటీలను అందజేశారు.వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తిని ఇస్తున్న దివ్యాంగులకు మనం కూడా చేయూతనిద్దాం.. వారిని గౌరవిద్దాం. అభిమానిద్దామని వారు సూచించారు.దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలవాలన్నారు.దివ్యాంగుల్లో అమోఘ శక్తి దాగి ఉంటుందని, ఆ శక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారనీ చెప్పారు.వైకల్యం విజయానికి అడ్డంకి కాదు.ప్రతిభ, ఆత్మవిశ్వాసం ముందుకు నడిపిస్తాయి.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ప్రమోద్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



రంజాన్ మాసం రెండవ రోజు శుక్రవారం ఉపవాస దీక్షల విరమణ అనగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాత మసీదు జామియా మర్కస్ మస్జిద్ లో డిఎస్పి ప్రమోద్ ముస్లిం సోదరులతో కలిసి ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మతపెద్ద పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ మరియు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష కౌన్సిలర్ ఎస్ హుస్సేన్ భాష ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ హుస్సేన్ భాష గౌస్ హజరత్ హాకీం మహబూబ్ బాషా ఈనాడు సర్దార్ భాయ్ ట్రెజరర్ పండ్లమండి షర్బుద్దీన్ రెహమాన్ చాక్లెట్ భాష పాల్గొని డిఎస్పి కి సన్మానం చేసి ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం ఈ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో దానధర్మాలు ఐదు పుట్ల నమాజులు ఖురాన్ చదవడం ప్రత్యేకత ప్రత్యేకత అన్నారు. ఆళ్లగడ్డలో అన్ని మతాలవారు హిందూ,ముస్లిమ్స్ మరియు క్రిస్టియన్స్ సోదరా భావంతో ఉండడం పండగ చేసుకోవడం చాలా సంతోషం అన్నారు ముస్లిం సోదరులందరూ స్నేహభావంతో సమాజ హితంతో మెలగాలని సూచించారు ఈ సందర్భంగా మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ రంజాన్ మాసం అల్లా ఇచ్చిన ఒక గొప్ప వరం ముస్లిం సోదరులకు అలాగే దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఉద్భవించడం జరిగిందన్నారు రంజాన్ మాసం లో ముస్లింలు ఉపవాసాలు వలన ఆత్మ శుద్ధి నియంత్రణ దైవచింతన క్రమశిక్షణ సేవాభావము తల్లిదండ్రుల యందు బంధువుల యందు మంచిగా మెలగడం భావాలు కలుగుతాయి అన్నారు.

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నివాళులు

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజులపల్లె చంద్రశేఖర్ రెడ్డి ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి వారి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహోబిలంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

ఉదయం న్యూస్ అహోబిలం



284 మద్యం సీసాలు స్వాధీనం, 8 మందిపై చర్యలు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.ఆళ్లగడ్డ డీఎస్పీ కే .ప్రమోద్ నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు,శనివారం తెల్లవారుజామున అహోబిలంలో ఆళ్లగడ్డ డిఎస్పి కే .ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని సుమారు 50 మంది సబ్ డివిజన్ అధికారులు మరియు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (జూూూ) నిర్వహించబడింది.ఈ ఆపరేషన్లో మొత్తం 8 మంది వ్యక్తుల వద్ద నుండి 284 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో: 247 విస్కీ బాటిల్స్ 37 బీర్ బాటిల్స్ అదనంగా ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితుల ఇళ్లలో కూడా తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ ఆహోబిలం ఒక ప్రతిష్ఠాత్మక పుణ్యక్షేత్రం అని, ఇక్కడ అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా, రౌడీయిజం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించబోమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లో ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బి.వి. రమణ, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ ఐ వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, చాగలమరి ఎస్ ఐ రాజారెడ్డి,ఆళ్లగడ్డ టౌన్ ఎస్ ఐ పీరయ్య, రుద్రవరం ఎస్ ఐ జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




ప్రతి నెల మూడో శనివారం నాడు నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అహోబిలం గ్రామపంచాయతీ నందు గల స్కూల్ పిల్లలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఈ నెలకు సంబంధించిన జీరో లిట్ట ర్ గవర్నెన్స్ గురించి అక్కడి వారందరికీ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంనకు మండల ప్రత్యేక అధికారి శ్రీ హరి గోపాల్ ,డి ఎల్ డి ఓ శ్రీ శివా రెడ్డి నంద్యాల వారు మరియు మండల అభివృద్ధి అధికారి అలాగే మండల స్థాయి అధికారులు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వికలాంగులకు మూడు చక్రాల స్కూటర్లు అందజేత



**రాయచోటి, ఫిబ్రవరి 21: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని పలువురు వికలాంగులకు మూడు చక్రాల స్కూటర్లను ఎంపీ మిథున్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో వైకాపా నాయకులు అందజేశారు. శనివారంనియోజకవర్గంలోని రామాపురం మండలంలో పలువురు వికలాంగులకు మూడు చక్రాలు స్కూటర్లను అందించి ఆదుకొన్నారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి ల సహకారంతో వికలాంగ కార్యకర్తకు ఎలక్ట్రిక్ మూడు చక్రాల స్కూటర్ నుఅందించారు.రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామం గాలంగుండ్ల పల్లెకు చెందిన ఎస్సీ కులానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త జనార్ధన్ పార్టీని ప్రాణంగా చూసుకునే వీరవిధేయుడు. గతంలో జరిగిన ప్రమాదంలో ఆయన ఒక కాలును కోల్పోయారు. ఆ క్లిష్ట సమయంలో అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆయన కుటుంబానికి అండగా నిలవడంతో పాటు బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందజేశారు. ఆ ట్రైసైకిల్ ద్వారా జనార్ధన్ సమీప ప్రాంతాలకు వెళ్లి తన పనులను నిర్వహించు కునేవారు.ఇప్పుడు ఆయనకు మరింత సౌకర్యం కల్పించేందుకు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి సహకారంతో రూ. లక్షకు పైగా విలువ చేసే ఎలక్ట్రిక్ మూడు చక్రాల స్కూటర్‌ను శనివారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన జనార్ధన్‌కు తోడుగా నిలిచి ధైర్యం ఇచ్చారు.ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రట?డ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన జనార్ధన్ ప్రమాదంలో కాలు కోల్పోయిన తనకు అన్ని విధాలుగా మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అండగా నిలిచారని జనార్ధన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ మూడు చక్రాల స్కూటర్‌ను అందించిన ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ ఫోన్ ద్వారా ఎంపీ మిథున్ రెడ్డితో మాట్లాడి హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజకవర్గంలో వికలాంగులకు ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో వేలాది మందికి ట్రైసైకిళ్లు, బ్యాటరీ త్రీ వీలర్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు అందజేసి అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగరాణి బాబు, సర్పంచ్ వెంకట్రామి రెడ్డి,నాయకులు చలపతి,శంకర్,శివ,గురుబాబు,నాగరాజు, ఆదిరెడ్డి,బాబిరెడ్డి,చక్రపాణి,కాశీనాయన తదితరులు పాల్గొన్నారు.వికలాంగునికి మూడు చక్రాల స్కూటర్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

# ఆంధ్రప్రదేశ్ కు చెందిన 20 ఏళ్ల యువకుడికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) 'హాల్ ఆఫ్ ఫేమ్' గౌరవం

## అంతర్జాతీయ ఆరోగ్య వ్యవస్థల డిజిటల్ భద్రతను మెరుగుపరిచినందుకు గుర్తింపు

**ఉదయం న్యూస్, బాపట్ల:**

భారతదేశ సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆంధ్రప్రదేశకు చెందిన ఒక యువకుడు అద్భుతమైన ఘనత సాధించారు. బాపట్ల జిల్లా నగరం మండలం పూడివాడ గ్రామానికి చెందిన 20 ఏళ్ల అక్కల సాయినాథ్ రెడ్డి ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) యొక్క ప్రతిష్టాత్మక 'హాల్ ఆఫ్ ఫేమ్' జాబితాలో చోటు దక్కించుకున్నారు. అంతర్జాతీయ డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఆయన అందించిన కృషికి గాను ఈ గౌరవం లభించింది. ప్రపంచవ్యాప్త డిజిటల్ వ్యవస్థల్లోని కీలకమైన లోపాలను (ఎబశ్రీఅవతీఖఎఅశ్రీఱఅవం) గుర్తించి, వాటిని బాధ్యతాయుతంగా నివేదించడం ద్వారా కోట్లాది మంది ఆరోగ్య డేటాను రక్షించడంలో సాయినాథ్ కీలక పాత్ర పోషించారు. అంతర్జాతీయ స్థాయిలో సైబర్ భద్రతను పటిష్టం చేయడంలో ఆయన చూపిన ప్రతిభను ఔనూ ప్రత్యేకంగా అభినందించింది.

'ది ఐడియా జెన్ టెక్నాలజీస్' (The Idea Gen



Technologies) వ్యవస్థాపకుడు, సీఈఓ అయిన సాయినాథ్ అతి తక్కువ కాలంలోనే భారతదేశపు అత్యంత ప్రతిభావంతమైన యువ సైబర్ సెక్యూరిటీ నిపుణులలో ఒకరిగా ఎదిగారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రపంచంలోని అగ్రగామి సంస్థలకు చెందిన 50కి పైగా భద్రతా లోపాలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో సహాయపడ్డారు. కేవలం 20 ఏళ్ల వయసులోనే సాయినాథ్ రెడ్డి అక్కల సాధించిన ఈ విజయం, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ యువ సైబర్ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది.ప్రస్తుతం IIT హైదరాబాద్లోని ॱూఉॱూవీ ల్యాబ్లో ప్రాజెక్ట్ స్టాఫ్ గా పనిచేస్తున్న సాయినాథ్, అత్యాధునిక పరిశోధనల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన, ఆయన బృందం కలిసి రూపొందించిన »»MRINAL అనే ఆవిష్కరణకు (Innovation) ×ఖవీజ 2025లో స్పెషల్ మెన్షన్ అవార్డు' లభించింది. వెబ్ సెక్యూరిటీ, డ్రోన్ సెక్యూరిటీ మరియు ఇంటెలిజెంట్ నావిగేషన్ సిస్టమ్??స్‌సపై ఆయన రాసిన నాలుగు పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ IEEE కాన్ఫరెన్సులో సమర్పించారు (గ్రాతీవంవత్‌వం). కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా, దేశీయ సైబర్ సెక్యూరిటీ రంగాన్ని బలోపేతం చేసేందుకు సాయినాథ్ కృషి చేస్తున్నారు. IITమద్రాస్,IITఖరగ్పూర్, IITహైదరాబాద్ మరియు IIT తిరుపతి వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో వర్క్షాప్లు నిర్వహించి, ఇప్పటివరకు 5,000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

సాయినాథ్ స్పందన...'సైబర్ సెక్యూరిటీ అనేది ఇప్పుడు కేవలం ఒక ఎంపిక కాదు. ఇది దేశ మరియు ప్రపంచ భద్రతకు పునాది. సురక్షితమైన డిజిటల్ వ్యవస్థలను నిర్మించడం

మరియు మరింత మంది భారతీయ యువతను ఈ రంగంలోకి వచ్చేలా ప్రోత్సహించడమే నా లక్ష్యం."సాయినాథ్ కు లభించిన ముఖ్యమైన గుర్తింపులు: 1. SAP ఇండియా నుండి 'హాల్ ఆఫ్ ఫేమ్' గుర్తింపు2. LG ఎలక్ట్రానిక్స్ నుండి ప్రశంసా పత్రం 3. భారత ప్రభుత్వానికి చెందిన చీజ×ఖూజ నుండి రెండుసార్లు ప్రత్యేక గుర్తింపు

# ప్రతిభవంతుల గుర్తింపే ప్రభుత్వ లక్ష్యం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిద్దిపేట జిల్లాలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తింపు జరిగే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడాకారులకు ప్రోత్సాహకాలుగా అందజేస్తున్నట్లు వారు చెప్పారు.. ప్రతిభ ను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఎదుగుదలకు ఉపయోగపడుతుంది అని చెప్పారు.

పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటలనే నినాదం మేరకు ఈ పోటీలను గ్రామస్థాయి నుండి నిర్వహించి ప్రతిభావంతులు పంపుతామన్నారు..విద్యార్థులు యువకులు పెట్టే అవకాశాన్ని ఉపయోగించుకొని తన ప్రతిభను చాటి ఒలంపిక్ స్థాయిలో ఎదగాలని కోరారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు యువకులు




పాల్గొన్నారు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోచులు సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు

**(అరకులోయ ఉదయం న్యూస్ )**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో లో భాగంగా ఫిబ్రవరి థీమ్ "జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ జీరో లిట్టర్ గవర్నమెంట్ అంటే ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా శుభ్రమైన వాతావరణాన్ని కాపాడుతూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం ప్రభుత్వం మాత్రమే కాదు ప్రతి విద్యార్థి, ప్రతి అధ్యాపకులు, ప్రతి పౌరుడు, ఇందులో భాగస్వామి కావాలి అని విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ కే.బాలరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, చెత్తను వేరువేరు డస్ట్ బిన్లలో వేయాలి(తడి పొడి హానికర వ్యర్థాలు వేరుచేసి వేయాలని), క్యాంపస్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి, పరిశుభ్రమైన క్యాంపస్ మన గౌరవాన్ని పెంచుతుందని విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర సభ్యులు జి.సంధ్య మాట్లాడుతూ మన కాలేజీని మన పరిసరాలను చెత్త రహితంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని, కాలేజీని జీరో లిట్టర్ క్యాంపస్ గా మార్చేందుకు అందరి సహకారం అవసరమని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు ఓ.చంటి , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




దుబ్బాక మండలం రామక్కాపేట గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అన్నం,గుడ్డు, బెండకాయ కూర,టమాటా పప్పు, రసం, పెరుగు లను పరిశీలించారు. బెండకాయ కూర, టమాటా పప్పు సాంబారు మాదిరి నీళ్లలా ఉందని, రసం మాత్రం పచ్చి పులుసు మాదిరి ఉండడం చూస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి అన్ని సరుకులు, కూరగాయలు, అన్ని అందిస్తుంటే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన కూరలతో కాకుండా భోజనం ఇలా పెడతారా అని కేర్-టేకర్ మరియు ఉపాధ్యాయులపైన మండిపడ్డారు. 500 కి పైగా విద్యార్థులకు సరిపడా వండకుండా చేసిన కూరలు సైతం 237 మంది విద్యార్థులకు సరిపోకపోగా 132 మంది విద్యార్థులకు గుడ్లు ఎందుకు తక్కువ వండారని వంట సిబ్బందిని ఆరా తీశారు. సగం మంది విద్యార్థులకు కూరలు సరిపోలేదని దగ్గరుండి టమాటా కూర వండించారు. కూరను రుచిగా చేయడానికి పలు సూచనలు చేశారు. కూర వండించి మిగిలిన విద్యార్థులకు పెట్టించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రాసిన సరుకులకు చేసిన వంటకంకి అస్సలు పొంతనే లేదని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రోజు విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని లైబ్రేరియన్, ప్రతి వంటకం విద్యార్థులకు అందరికీ సరిపోయాలని కడుపు నిండా తినేవిధంగా రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఇంత అధ్వానంగా భోజనం పెడుతున్నందుకు గాను కేర్-టేకర్ మరియు ఇతర అధికారులైన కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజి పడవద్దని ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను విద్యార్థులకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలి

## ఏపీడబ్ల్యూజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లగుండ్ల రామకృష్ణ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 21 :**



పల్నాడుజిల్లా పిడుగురాళ్ల లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చల్లగుండ్ల. రామకృష్ణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలు జరిగినప్పటికి ఇప్పటి వరకు అక్రిడిటేషన్ ఇవ్వలేదు అన్నారు. చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది, చాలా జిల్లాలలో అన్నీ అర్హతలు కలిగి ఉన్నప్పటికి అక్రిడిటేషన్లు మంజూరు చేయలేదు. బస్సు పాస్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వక పోవడంతో జర్నలిస్ట్ లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఇవ్వని పక్షములో త్వరలో అన్నీ జర్నలిస్ట్ సంఘాలను కలుపుకొని తీవ్ర ఆందోళనలు, చేస్తాము అన్నారు. త్వరలో దీనిపై ప్రభుత్వం స్పందించని పక్షంలో పూర్తి స్థాయిలో ఉద్యమానికి సిద్ధమావుతాము అనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మహమ్మద్. రజాక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతావత్. శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డవల్లి. సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి షేక్. ఖాసీం, రాష్ట్ర ఉపాధ్యక్షులు. షేక్. జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

## : ప్రిన్సిపాల్ దేవిశెట్టి శ్రీనివాసులు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఫిబ్రవరి నెల 23వ తేదీ నుండి సిరివెళ్ల మండల పరిధిలోగల GTRM ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎర్రగుంట్ల నందు ఇంటర్మీడియట్ జనరల్ మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. పరీక్షా సమయం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగును. పరీక్షలు వ్రాయు విద్యార్థులు ఉదయం 8:30 నిమిషాలకు కళాశాలలో ఉండాలి. విద్యార్థులకు పరీక్షలు రాయుటకు అనువైన క్లాస్ రూములు, ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు జరుపుటకు అవసరమైన గాలి, వెలుతురు, స్వచ్ఛమైన త్రాగు నీరు, వైద్యం లాంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18వ తేదీ వరకు జరిగే అన్ని పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో జరుగును. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 152 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు 125 మంది పరీక్షలు రాయడం జరుగుతుంది. పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారిగా శ్రీమతి ఏ.వీ.రమణ కుమారి గారిని మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జి.రామ మోహన్ గారిని ఇంటర్మీడియట్ బోర్డు వారు నియమించడం జరిగింది. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఏకాగ్రతతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలని కోరడమైనది.

# వార్షిక బ్రహ్మోత్సవాం



**ఉదయం న్యూస్ అహోబిలం**

ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం మఠం పరంపరధీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో జరుగు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు శనివారం కావడం వలన ఉదయం సుప్రభాతం మరియు గో సేవ అలాగే అహోబిలం మఠంలో పీఠాధిపతి స్వామి స్వామివారు స్వయంగా అందరికీ భక్తులకు షటారి ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం భద్రాచలం అహోబిలం మఠం నుండి దాదాపు 200 మంది నరసింహస్వామి దీక్షాపరులు మరియు భక్త బృందం అహోబిలంలోని నవ నరసింహ స్వామి సన్నిధి యందు భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం భద్రాచలం అహోబిలం మఠం నుండి శ్రీ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో భక్తులు పాల్గొన్నారు అహోబిల పీఠాధిపతిని భద్రాచలం నుంచి తెచ్చిన మాల మర్యాదను అహోబిల పీఠాధిపతి కి అందించారు.

# సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**ఉదయం న్యూస్ వనపర్తి**



నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గతంలోనూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యాయని నేడు రేవంత్ రెడ్డి సర్కార్ లోనే రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ నీరు పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న పుల్లరి నీలమ్మ నాగరాజు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారుఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారుతమ ఆర్థిక స్తోమత సరిగా లేక ఇరుకు ఇళ్లల్లో ఉంటూ జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం అధికారుల పాటు ప్రజలకు సేవలందించాలని వారు కృతజ్ఞతలు తెలియజేశారు

# నేడు జిల్లాలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ.


**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



ఫిబ్రవరి 21: ఆదివారం (నేడు) సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరావుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యంMLA మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గతంలోనూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యాయని నేడు రేవంత్ రెడ్డి సర్కార్ లోనే రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ నీరు పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న పుల్లరి నీలమ్మ నాగరాజు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తమ ఆర్థిక స్తోమత సరిగా లేక ఇరుకు ఇళ్లల్లో ఉంటూ జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం అధికారుల పాటు ప్రజలకు సేవలందించాలని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, అమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు .

ఎస్ ఐ.వేణుగోపాల్ రాజు.

**సి.బెళగల్ ఉదయం న్యూస్ ఫిబ్రవరి 21.**



మండలంలోని తుంగభద్ర నది తీర గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సి.బెళగల్ ఎస్సై వేణుగోపాలరాజు శనివారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఎవరికైనా ఇసుక అవసరం అనుకుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసినఇసుక రిచ్ ల ద్వారానే కొనుగోలు చేయాలని అంతేగాని అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడకూడదని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఎస్సై వేణుగోపాలరావు తన సిబ్బందితో కలిసిశుక్రవారం రాత్రి మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో వాహనాల తనిఖీల్లో భాగంగా మంత్రాలయం మండలం చట్నీహళ్లి గ్రామం నుంచి ఏపీ 39 డబ్ల్యూఎం 0378 నెంబర్ గల టిప్పర్ లో అక్రమంగా ఇసుకను కర్నూలుకు తరలిస్తుండగా సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ తన సిబ్బందితో అక్రమఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసామని తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎలాంటి వారిపైన అయినా కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ క్రీడలకు పెద్దపీట.క్రీడలు అభివృద్ధి కోసం 760 కోట్లను కేటాయించిన ప్రభుత్వం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఉన్నత విద్యతోపాటు క్రీడల పై దృష్టి సారించాలి.క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు పొందవచ్చు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం రూ. 760 కోట్లను కేటాయించిందని, ఉన్నత విద్యతోపాటు అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సీఎం కప్ రెండో ఎడిషన్ క్రీడా పోటీల్లో భాగంగా శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న సెపక్తక్రా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తికి ఒక ప్రత్యేకత ఉందని ఇదే పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆటలాడారని ఆయన తెలిపారువిద్యా ప్రతిగా పేరున వనపర్తి నేడు క్రీడలపర్తిగా మారుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడల శాఖ వాకిటి శ్రీహరి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి వనపర్తి కి చెందినవారవడం మన అదృష్టమని క్రిడల పరంగా ఎన్ని అవకాశాలున్న మనం వాటిని పూర్తిస్థాయిలో వినిగించుకునేలా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.తెలంగాణ రాష్ట్రం కంటే చిన్న చిన్న దేశాలే బంగారు పథకాలు సాధిస్తుంటే భారతదేశ వెనుకబడిపోతుందని అలాంటి దేశంలో తెలంగాణ రాష్ట్రం క్రీడల పరంగా ముందుండేలా చేసేందుకే ముఖ్యమంత్రి గారు క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వారు తెలిపారు.విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారని వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలను పెంచుకోవడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేసేవారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.క్రీడలతో మానసికోలాసంతో పాటు దేశదారుడెం పెంపొందితోందని, ప్రతి ఒక్కరు క్రీడలపై దృష్టి సారించాలన్నారు.గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఆటలు వాడే సమయంలో స్ఫూర్తిదాయకంగా ఉండాలని కక్షపూరితంగా ఉండకూడదని వారు సూచించారు.కార్యక్రమంలో సెపక్తక్రా జిల్లా అధ్యక్షులు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలానికి సిద్ధమైన ఎల్.ఐ.సీ.

**వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు బిగ్ షాకిచ్చిన ఎల్ఐసీ**

**ఆస్తుల వేలానికి సిద్ధమైన ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్**

**మార్చి 24న ఆస్తుల వేలంకు ప్రకటన జారీ**




అమరావతి :-వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు ఎల్ఐసీ బిగ్ షాకిచ్చింది. ఆమె ఆస్తులను వేలం వేసేందుకు సిద్ధమైంది. ఆస్తులను తనకాపెట్టి బుట్టా రేణుకా, ఆమె భర్త నీలకంఠ ఎల్ఐసీ నుంచి రూ.340 కోట్ల అప్పు తీసుకున్నారు. ఇప్పుడు వడ్డీతో సహా రూ.782 కోట్లు అయ్యాయి. ఈ మేరకు ఎల్ఐసీ ఒక ప్రకటన విడుదల చేసింది. రుణ పరిష్కారం కోసం గతంలో నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇరువర్గాల మధ్య ఎలాంటి ప్రత్యామ్నాయ ఒప్పందాలు కుదరకపోవడంతో ఎల్ఐసీ సంస్థ చివరకు వేలం ప్రక్రియను వేగవంతం చేసింది.హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరీడియన్ స్కూల్ కొనసాగుతుంది. అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయబోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ.65కోట్లుగా అధికారులు నిర్ణయించారు.బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ.. ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు.బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం.

## విద్యుత్ అధికారులకు నిర్లక్ష్యం తగదు...

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆరోపణ

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



విద్యుత్ అధికారులకు నిర్లక్ష్యం తగదని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆరోపించారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పాములపాడు మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలో మిట్టకందాలకు వెళ్లే టర్నింగ్ దగ్గర నిరుపయోగంగా ఉన్నపాత ఇనుప స్తంభాన్ని తీసివేసి బడి పిల్లల బస్సుల కు భారీ వాహనాలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఎన్నోసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాలు సమర్పించిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నందుకు కర్నూలు అదే మాదిరిగా ఆత్మకూరు నుండి వచ్చే బస్సులకు ఇబ్బందిలకు గురై ట్రాఫిక్ జామ్ అవుతున్న ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగిన విద్యుత్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామాలలో రోడ్ల వెంట పొలాలలో భూమికి నేల వాలుతున్న స్తంభాలను తొలగించకపోవడం వల్ల ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే మండల విద్యుత్ అధికారులు అప్రమత్తమై నేల వాలిన స్తంభాలను తీసివేసి కొత్త స్తంభాలు వేయాలని ఆయన కోరారు లేదంటే జిల్లా విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేస్తారని ఆయన హెచ్చరించారు

# నేతన్నకు వెంకన్న దీవెన

**ఆప్కోతో టీటీడీ ఒప్పందం**

**ఆర్డర్ జారీచేసిన టీటీడీ మార్కెటింగ్ అధికారులు**

**కండువాలు, దుశ్శాలువాలు, ఇతర వస్త్రాల పంపిణీ చేయాలని ఆర్డర్**

**ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీ ఆర్డర్ రాక**

**నేతన్నలకు 365ల రోజుల ఉపాధి కల్పనలో మరో ముందుడగు**

**చేనేతలకు మేలు కలిగేలా టీటీడీ ఆర్డర్ : మంత్రి సవిత హర్షం**

**టీటీడీ పాలకమండలికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి**



అమరావతి : చేనేత రంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)తోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు టీటీడీ మార్కెటింగ్ శాఖ నుంచి ఆర్డర్ కాపీ ఆప్కో కు వచ్చింది. టీటీడీ నుంచి ఆప్కో కు ఇటువంటి ఆర్డర్ ఇదే మొదటిసారి కావడం విశేషం. తిరుమల తిరుపతి వెంకన్న దర్శనానికి రోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సైతం ఉంటున్నారు. తిరుమలకు విచ్చేసే వీఐపీలకు వెంకన్న ప్రత్యేక దర్శనంతో వేద పండితులు వేదాశ్వీరచనం కూడా అందజేస్తుంటారు. వేదాశీర్వచనం చేసే సమయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్ర పటంతో పాటు కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది. దీనిలో భాగంగా కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా చేయాలని ఆప్కోకు టీటీడీ మార్కెటింగ్ అధికారులు ఆర్డర్ ఇచ్చారు. మొదటి విడతగా మూడు వేల కండువాలు, అయిదు వేల దుశ్శాలువాలు, 90 వేల కాటన్ అప్పర్ లు, 75 వేల కాటన్ బ్లౌజ్ లు తిరుమల దేవస్థానానికి సరఫరా చేయాలోని ఆ ఆర్డర్ లో టీటీడీ అధికారులు పెర్కొన్నారు. టీటీడీకి అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగులో, సంస్కృతంలో ముద్రించాలని టీటీడీ స్పష్టం చేసింది.

**ఆప్కో చరిత్రలో మొదటిసారి టీటీడీ ఆర్డర్**

భక్తులకు అందజేసే కండువాలు, శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా బాధ్యత గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ కు ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంలో భాగంగా టీటీడీ నుంచి ఆప్కో కు ఆర్డర్ వచ్చేలా చేసిన కృషి ఫలించింది. ఈ అవార్డు రావడంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, అధికారులు పాత్ర మరువలేనిది. ఆప్కో ఏర్పడి 51 ఏళ్లలో మొదటిసారి టీటీడీ నుంచి ఆర్డర్ రావడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా నేతన్నలకు నిత్యం ఉపాధి కల్పించే దిశగా కో ఆప్టెక్స్, టాటా, తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఆర్డర్ తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి సవితకు, టీటీడీకి ధన్యవాదాలు తెలియజేశాయి.

చేనేతకు వెంకన్న దీవెన : మంత్రి సవిత

నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి, ఆర్థిక భరోసా కూడిన జీవనం అందించాలన్న సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేతన్నలకు
ప్రయోజనాలు కలిగేలా పథకాలు రూపొందిస్తున్నామని, పలు ఒప్పందాలు కూడా చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో
చరిత్రలో మొదటిసారి టీటీడీతో ఒప్పందం చేసుకోవడం ఆనందకర విషయమన్నారు. టీటీడీ ఆర్డర్ నేతన్నలకు వెంకన్న దీవెన వంటిదన్నవారు. టీటీడీ, ఆప్కో ఒప్పందం కుదురడంలో ముఖ్యభూమిక పోషించిన చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అభినందించారు. ఏపీ నేతన్నలకు మేలు కలిగేలా నిర్ణయం తీసుకున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్చి14న పిడుగురాళ్లలో జాతీయ లోక్ అదాలత్




పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తి టి. ప్రవళిక వెల్లడి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 21 :**

రాష్ట్ర న్యాయ సవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు మార్చి 14వ తేదీ ( రెండవ శనివారం) మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కమ్ సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) టి. ప్రవళిక శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు (ముందస్తు వాయిద్యములు) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. మార్చి14వ తేదీ ( రెండవ శనివారం)న పిడుగురాళ్ల సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసిందిగా కోరడమైనది.

## నేతి మత్స్య అవతార శ్రీవేంకటేశ్వర స్వామి



తిరునాళ్ళ లో ఆయుష్ మెగా వైద్యశిబిరం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 21 :**

పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం, దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆరోగ్యమేల మేగ ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఎం. శేఖర్ రాజు ఆర్ డి డి ఆదేశానుసారం శనివారం క్యాంపు నిర్వహించబడినది. డాక్టర్లు ఆర్ శ్రీనివాస్, స్వర్ణలత, రాజ్యలక్ష్మి, పద్మావతి ఆధ్వర్యములో దేవస్థానానికి వచ్చినటువంటి భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను సుమారుగా 628 మంది ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ సురేష్, దేవాలయం చైర్మన్
వెంకటేశ్వర్, పోలీస్ అధికారులు జెడ్ పి టి సి, ఏం పి టి సి, ఎం పి పి , ఈ ఓ పాల్గొన్నారు. డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్. రాజ్యలక్ష్మి డాక్టర్ పద్మావతి డాక్టర్ ఉదయలక్ష్మి మరియు సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య, యోగ టీచర్ల వెంకటరమణ పద్మజ రమేష్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు

## ఇంటి పన్ను వ్యవహారంలో యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గోల్మాల్

**ఉదయం న్యూస్ యర్రగుంట్ల**



డబ్బులు తీసుకున్నారు రసీదు ఇచ్చారు పాత బకాయి ఉందని చెప్పారు.
శిరివెళ్ల (యర్రగుంట్ల):- మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వ్యవహారం గోల్మాల్ గా మారింది. ఏడాది క్రితం నగదు ఇచ్చి ఇంటి పన్ను చెల్లించి రసీదు తీసుకొని తిరిగి 2026 ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లిన ఇంటి యజమానులకు గత సంవత్సరం బకాయి ఉందనడంతో అవాక్కయ్యారు.గత ఏడాది ఇంటి పన్ను చెల్లించిన పన్ను రసీదులు చూపించడంతో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది నాలుక కరుచుకున్నారు. ఇంటి పన్నుకు సంబంధించిన బకాయి ఇంటి యజమాని చెల్లించగా లెగ్జర్ బుక్కులో నమోదు చేసుకున్నారు కానీ కంప్యూటర్లో ఎక్కించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు.గత సంవత్సరం బకాయి ఆన్లైన్లో చూపించడం పట్ల ఇంటి యజమాని అడిగిన ప్రశ్నలకు ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ లోని కంప్యూటర్ ఆపరేటర్ సమాధానం చెప్పేందుకు గత రెండు రోజుల నుండి అందుబాటులో లేరని పంచాయతీ అధికారులు తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పన్ను చెల్లించినప్పటికీ ఆన్లైన్లో జమ చేసుకోని సంఘటనలు కోకోల్లుగా ఉన్నాయని సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి కంప్యూటర్ ఆపరేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు.

## “స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే “యరపతినేని”

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 21 :**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర “ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవాలయం, చెరువుకట్ట బజారులో “స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర” (చెత్త రహిత పరిపాలన) “ కార్యక్రమంలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెరువు కట్ట బజారులో పరిసరాలను మున్సిపల్ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే శుభ్రం చేశారు. అనంతరం ప్రతి ఒక్కరూ తాము నివాసం వుండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం నెలలో ఒక రోజు కేటాయించాలని, పరిసరాలను శుభ్ర పరుచుకుని అనారోగ్య సమస్యల బారిన పడకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని సూచించారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో “స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర “ ప్రతిజ్ఞ చేయించారు.

## శ్రీ శివ గౌరీ గణేష్ కమిటీ వారి కోలాట బృందం కోటపాడు గ్రామం.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శ్రీ శివ గౌరీ గణేష్ కమిటీ వారి కోలాట బృందం కోటపాడు గ్రామంలో శనివారం నాడు గ్రామ గజ్జల పూజ కోలాటం నిర్వహించి అక్కడికి విచ్చేసినటువంటి భక్తులందరికీ ఉచిత అన్నదానం నిర్వహించినట్లు శ్రీ శివ గౌరీ గణేష్ కమిటీ పెద్దలు మరియు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా కోలాటం చెక్కభజనలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.




# దూసుకు వస్తున్న ఎఐ.. అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జ్ మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇ

ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల

భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.



## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

**కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్**

**ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు**

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నబాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం**

**28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి**



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

**ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం**

**అధికారంలోకి రావడం ఖాయం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.


## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

**ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం**

**పేదలకు విద తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే**

**చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# విశేషంగా





**మ**హేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. అంటే ఇంకా సంవత్సరం పైగా ఉంది. ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ యేడాది డిసెంబర్ లోగా 'వారణాసి' షూటింగ్ పార్ట్ పూర్తవుతుందని తెలుస్తోంది. తరువాత ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ తో సాగుతుంది. మరి మహేశ్ బాబు తరువాత ఏ సినిమాలో నటించడానికి అంగీకరించారు అన్న అంశంపై ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ సైతం చర్చించుకుంటున్నారు. మహేశ్ తో సినిమా రూపొందించడానికి తెలుగు దర్శకులతో పాటు పలువురు పరభాషా డైరెక్టర్స్ సైతం ఆసక్తిగా ఉన్నారు. అయితే మహేశ్ మాత్రం మన తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఓ వార్త విశేషంగా వినిపిస్తోంది. సందీప్ తెలుగువారైనా బాలీవుడ్ లోనూ తన సత్తా చాటుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి 'స్పిరిట్' అనే మూవీని రూపొందిస్తున్నారు. ఆ సినిమా కూడా వచ్చే యేడాది వెలుగు చూడనుంది. ఈ నేపథ్యంలో ఇటు మహేశ్, అటు సందీప్ ఇద్దరూ ఫ్రీ అవుతారు కాబట్టి వారి కాంబినేషన్ లోనే సినిమా ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. మహేశ్ తో సందీప్ సినిమా అనగానే ఫ్యాన్స్ లోనూ అమితాసక్తి కలుగుతోంది.

# లోక 2 సీక్వెల్..



**గ**తేడాది మలయాళ చిత్రసీమలో సంచలన విజయాన్ని నమోదు చేసిన చిత్రం 'లోక చాప్టర్ 1: చంద్ర'. 'లోక' సినిమాటిక్ యూనివర్స్‌లో తొలి చిత్రంగా వచ్చిన ఈ ఫాంటసీ సూపర్ ఉమెన్ డ్రామా, విడుదలైన తొలి రోజే పాజిటివ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. కల్యాణి ప్రియదర్శన్ 'చంద్ర' పాత్రలో మెరిసింది. నస్లెన్, టొవినో థామస్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. విడుదలైన మూడు రోజుల్లోనే మలయాళంలో రూ.42 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల మార్క్‌ను అందుకుని మలయాళ ఇండస్ట్రీలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇండియాలో తొలి సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భావోద్వేగాలను సమతూకంగా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'చంద్ర' పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ చూపించిన యాక్షన్, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రధాన బలం అయ్యాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న కల్యాణి ఈ చిత్ర సీక్వెల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ' లోక 2 ' స్క్రిప్ట్ పనులు కొనసాగుతున్నాయని, సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. తాను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమై మళ్లీ 'చంద్ర' పాత్రనే పోషిస్తున్నానని స్పష్టం చేసింది.

# మళ్లీ తెరపైకి



**ఒ**కప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ-లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మాస్ వార్నింగ్




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నారు. ఓవైపు హీరోగా నటిస్తూనే, మరోవైపు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం 'కల్ట్' అనే సినిమా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందించారు

విశ్వక్ సేన్ ఇంతకముందు తాను హీరోగా నటిస్తూ 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో గతేడాది 'కల్ట్' మూవీని అనౌన్స్ చేశారు. గ్రాండ్ గా టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు. దీన్ని తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ఉన్నట్టుండి ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

'కల్ట్' మూవీ టీజర్‌ను 2026 ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "వార్నింగ్: మోస్ట్ వైలెన్స్ జరగబోతోంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. 'కల్ట్' అనేది ఇండియన్ సినిమాలో తీవ్రమైన హింసతో కూడిన ఫస్ట్ స్లాషర్ అని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను షేర్ చేసుకున్నారు.

'కల్ట్' టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ సూటు బూటు వేసుకొని, స్టైల్ గా సిగరెట్ తాగుతూ.. చేతిలో ఒక పెద్ద గొడ్డలి పట్టుకొని కనిపిస్తున్నాడు. ఏరులై పారుతున్న రక్తాన్ని చూస్తుంటే, ఇందులో హింస ఏ రేంజ్ లో ఉంటుందో అర్థమవుతోంది. అందుకేనేమో "ఇది బొమ్మ కాదు. జోక్ కాదు. పిల్లల కోసం అసలే కాదు" అని విశ్వక్ సేన్ హెచ్చరిస్తున్నాడు. అది ఎలాంటి కల్ట్ కంటెంట్ అనేది టీజర్ వచ్చిన తర్వాత అందరికీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# ఎమోషనల్



మూవీ మొఘల్ డి.రామానాయుడు మనవడిగా సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చి ' బాహుబలి : ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు రానా దగ్గుబాటి . 'బాహుబలి' సిరీస్‌లో పోషించిన 'భల్లాలదేవ' పాత్రతో రానా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆ పాత్ర కోసం ఆయన శారీరకంగా పడిన కష్టం, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి అప్పట్లో విస్తృతంగా చర్చ జరిగింది. అందులో విలన్‌గా నటించినప్పటికీ హీరోకి ఏమాత్రం తగ్గకుండా తనదైన ముద్ర వేసిన రానా, ఆ తర్వాతి కాలంలో అనేక విభిన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగారు. అయితే 'బాహుబలి' విజయానంతరం ఆయన వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు మాత్రం అభిమానులను షాక్‌కు గురి చేశాయి. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రానా తన అనారోగ్య సమస్యల గురించి మనసు విప్పి మాట్లాడారు. కిడ్నీ సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో శస్త్రచికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చిందని. ఆ సమయంలో తన ముందున్న ఏకైక లక్ష్యం 'బతకడం' మాత్రమేనని, సినిమా కెరీర్ లేదా ఇమేజ్ గురించి ఆలోచించే స్థితిలో తాను లేనని పేర్కొన్నారు. దాదాపు ఏడాది పాటు చికిత్స తీసుకున్నాక భారత్‌కు తిరిగి వచ్చేటప్పుడు తన శరీరంలో వచ్చిన మార్పులు చూసి తానే ఆశ్చర్యపోయానని తెలిపారు. అద్దంలో చూసుకుంటే తనను తాను గుర్తుపట్టలేనంతగా కృశించిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య సమయంలో తన మానసిక స్థితి కూడా పూర్తిగా మారిపోయిందని రానా వెల్లడించారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అనారోగ్య సమయంలో వరుణ్ తనను పరామర్శించడానికి వచ్చాడని గుర్తుచేసుకున్న రానా, "అతడిని చూస్తుంటే పాత రానా కనిపించినట్లు అనిపించింది. నేను ఉండాల్సిన రూపంలో అతడు ఉన్నాడు. నా కథలన్నీ అతడికే ఇచ్చేయాలా? అని కూడా ఒక క్షణం అనిపించింది" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తనలో వచ్చిన మార్పును వరుణ్‌లో చూసుకున్నానని ఆయన చెప్పిన మాటలు అభిమానులను కదిలించాయి.అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న సమయంలో ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను 'కింగ్ భల్లాలదేవ' అని పిలవడం తనకు మళ్లీ ఆ పాతరోజుల్ని గుర్తు చేసిందని రానా ఆనందంగా వివరించారు. అనారోగ్య పోరాటం తనలో మానసిక దృఢత్వాన్ని పెంచిందని, ఆరోగ్యం కంటే గొప్పది ఏదీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రానా నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. వివిధ చిత్రాల్లో అతిథి పాత్రలు పోషిస్తూ, కొత్త ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు.

# ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా

'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ ' డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు '. 'కనబడుటలేదు' అనేది దీనికి ట్యాగ్ లైన్. ఇందులో రాజీవ్ కనకాల, ఉదయభాను, వాసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో నటించారు. గాయత్రి భార్గవి, హిమ బిందు ఇతర పాత్రలు పోషించారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. 'అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ప్రారంభమైన 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. జాబ్ కోసం హైదరాబాద్ వచ్చిన స్వాతి అనే అమ్మాయి మిస్సవ్వడం, ఆమెను వెతకడానికి పోలీసులు రంగంలోకి దిగడం, ఇన్వెస్టిగేషన్ సాగే క్రమంలో ఎదురయ్యే ట్విస్టులు, మిస్సయిన కూతురి కోసం ఓ తండ్రి పడే వేదన.. ఈ ట్రైలర్ లో చూపించారు. ఓవైపు తండ్రీకూతుళ్ల మధ్య ప్రేమను ఆవిష్కరిస్తూనే.. మరోవైపు ఇన్వెస్టిగేటివ్ ఎలా సాగిందనేది ఉత్కంఠభరితంగా చూపించారు.

'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' సినిమాలో రాజీవ్ కనకాల, వాసంతిక తండ్రీకూతురుగా కనిపించారు. రెబెకా జోసెఫ్ అనే పవర్ ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పాత్రలో యాంకర్ ఉదయ భాను నటించింది. 'కళ్ల ముందే ఏదో ఉంది.. కానీ ఏదో మిస్ అవుతున్నాను.. ఏం మిస్ అవుతున్నాను' అంటూ ఆమె చెప్పే డైలాగ్స్‌తో సినిమాలో చాలానే ట్విస్టులు ఉన్నాయని అర్థమవుతోంది. అసలు స్వాతి ఎలా మిస్ అయింది? దీని వెనుకున్నది ఎవరు? హాస్టల్‌లో స్నేహితులు కారణమా? ఆఫీసులో కొలీగ్స్ కారణమా? ఈ కేసులో తండ్రి పాత్ర ఏంటి? అనే పలు రకాల ప్రశ్నల్ని లేవనెత్తేలా ఈ ట్రైలర్‌ను కట్ చేశారు.



# ఎంటర్‌టైనర్‌గా

**జె**ట్ అండ్ జెట్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ' మిరాకిల్ ' మూవీ టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్న ప్రభాస్ నిమ్మల ఈ ప్రాజెక్ట్‌తో మరో కమర్షియల్ హిట్ లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తుండగా, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 16న విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ మూవీ ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతుండగా, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ్ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. జనార్ధన్, యోగి కాత్రే, విజయ్ సూర్య, ఇంతియాజ్, సాయిబాబా, దిల్ రమేష్, ఝాన్సీ, సూర్యనారాయణ, శ్రీధర్, శ్రీకాంత్, శివ, ఆమని, హైమావతి, నవ్య (అమ్ము), సమీర్ దత్తా, అనుశ్రీ, బెజవాడ మస్తాన్, ఆర్. కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, సురేందర్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, విశ్వనాథ్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాంబాబు గోసాల సాహిత్యం అందిస్తుండగా, శ్రీను ఫైట్స్‌ను డిజైన్ చేస్తున్నారు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం అన్నీ ప్రభాస్ నిమ్మలే నిర్వహించడం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న 'మిరాకిల్' టీమ్ మూడో షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో హీరోయిన్ హెబ్బా పటేల్ ఈ ప్రాజెక్ట్‌లో చేరడం సినిమాపై మరింత హైప్‌ను పెంచింది. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగే మూడో షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొననుందని మేకర్స్ తెలిపారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు స్ట్రాంగ్ యాక్షన్ బ్లాక్స్‌తో రూపొందిస్తున్నారని నిర్మాతలు వెల్లడించారు. హెబ్బా పటేల్ గ్లామర్, శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు 'మిరాకిల్' చిత్రానికి హైలైట్స్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. టైటిల్‌కు తగ్గట్టే ప్రేక్షకులకు ఒక మాస్ ఎంటర్టైనింగ్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో చిత్రాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.